# రుచి

కేతు విశ్వనాథరెడ్డి

"ఏం? అదోక మాదిరి కన్పిస్తున్నావు"

"ఈ మధ్య తిండి అంటేనే వెలపరం పుడుతోంది గురువుగారూ!"

ఎత్తులూ, పల్లాలూ, మలుపులూ వుండే జుబిలీ హిల్స్ వెళ్ళే రోడ్డు మీదనే దృష్టి పెట్టి డ్రైవ్ చేస్తున్న శర్మగారు నా వైపు ముఖం తిప్పకుండానే "అంటే?" అన్నారు ముక్తసరిగా. ప్రశ్న చిన్నది. సమాధానం ఎట్లా చెప్పాలో వెంటనే తోచలేదు.



నా వైపు ఒక్క క్షణం తిరిగి, పెదాల మీద చెరగని చిరునవ్వుతో అన్నారు.

"బహుశా,ఈ జుబిలీహిల్స్ సంపన్నుల మీదా, స్టార్‌హోటళ్ళ సంస్కృతి మీదా, హైదరాబాదు విందు భోజనాల భారీ ఏర్పాట్ల మీదా నీకేమూలో అసహనం వుండి వుండాలి"

ఆత్మ శోధనలో పడ్డాను:

"కాకపోతే కాస్త ద్వేషం కూడా నీలో వీటన్నిటి మీదా దాగి వుండాలి"

ఆయన శస్త్రి చికిత్సకు ఉలిక్కిపడ్డాను. ఆలోచనలుకూడగట్టుకుంటూ చెప్పాను.

"అదికాదు గురువుగారూ! ఈ రోజు మా వెంకటేసును కాసిన్ని కొర్ర బియ్యమూ నూకలూ కలిపి, 'కొర్రబువ్వ' చెయ్యమన్నాను. దాంట్లోకి పండు మిరపకాయల కారం నూరమన్నాను"

"మాట మార్చడం అటుంచు. నూరమన్నాను కాదు. చెయ్యమన్నాను అను. మీ క్వార్టర్స్‌లో రోళ్ళూ రోకళ్ళెక్కడున్నాయయ్యా నూరటానికి, నాకు తెలీదా? మిక్సీల్లో నూరరు, చేస్తారు" చురక అంటించారు.నాకు నవ్వు వచ్చింది. రోడ్డు మలుపులో ఆయన మరొక ఇబ్బందికరమైన ప్రశ్న వేశారు!

"కొర్ర బియ్యం నువ్వు కష్టపడి సంపాదించి ఇంట్లోకి తెచ్చినా, మీ మహిళా కలెక్టరు వాటిని విసిరి వీధిలో పారేయలేదా? పైగా రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ కూతురుకూడా"

శర్మగారి మాటల్లో అబద్ధం లేదు. నేనూ వున్నది చెప్పాను.

"ఆమె మద్రాసు పోయినాక తెప్పించినా, మన వైపు నుంచి. రెండువారాలుగా నోరు చెడిపోయింది. ఈ రెండు వారాల్లో రెండు పెళ్ళిళ్ళు, అయిదు పార్టీలు, రెండు రిసెప్షన్లు,ఒక పుట్టిన రోజు పండుగ, మూడు దావత్‌లు, ఈ రోజు మళ్ళీ...గురువుగారూ! మన అలవాట్లూ, మన రుచులూ ఎక్కడికి పోతాయి?''

"గతంపట్ల ఆపేక్ష – నాస్టాల్జియా" శర్మగారు పకపక నవ్వారు.

ఆయన చిన్నపిల్లల్లా నవ్వగలరు. అందుకేనేమో, మధ్యప్రదేశ్ గిరిజనుల మధ్యఇరవై ఏళ్ళు ఉద్యోగం చెయ్యగలిగారు. వాళ్ళ మధ్యమంచి పేరు తెచ్చుకున్నారు.

నుదురుమీదా, చెంపల మీదా ఏవో పాకినట్లనిపించింది. అసంకల్పితంగా నుదురుమీద రెండుసార్లు కొట్టుకున్నట్లు కుడిచేతి వేళ్ళతో రాసుకున్నాను. ఎడమ అరచేత్తో చెంపల్ని అదిమి రాసుకున్నాను. శర్మగారు చూశారు.

"ఏమైంది?" అన్నారు.

చేతులు చూసుకుంటూ, నిరాకారమైన మృతజీవుల్ని చూస్తూ అన్నాను.

"చీమలు, ఎర్రచీమలు.. మీరు ఫోనుచేసినారా, పది నిముషాల్లో వస్తున్నానని. డ్రెస్ చేసుకున్నాక ఏదో ఆలోచిస్తూ తలదువ్వుకున్న దువ్వెనకు పట్టిన చీమల్ని చూడలేదు"

"బాగా కుట్టాయా?"

"సన్నటి సూదుల్తో మెత్త మెత్తగా చివుక్కు చివ్వుక్కున పొడిచినట్లుకుట్టాయి. జుట్టులో, ముఖం మీద పాకుతున్నప్పుడు ఒకటే కంపరం"

"జులుకులు ఎప్పుడైనా నీ జోలికి వచ్చాయా?"

ఆ అనుభవాన్ని నా బాల్యంలో వెతుక్కుంటున్నాను. అంతలోనే అన్నారు.

"ఎర్రగా చాలా అందంగా వుంటాయనుకో చూడ్డానికి. ఆకుల మధ్యఇళ్ళు కట్టుకున్నట్లు తెట్టెలు తెట్టెలు కట్టుకుని వుంటాయి. అవికరిస్తే మాత్రం కరిచిన చోటల్లా దద్దుర్లూ, మంటలు..ప్చ నాకు కరవటం చేతకాదయ్యా" శర్మగారి మాటలకు నాకు కూడా నవ్వొచ్చింది.

"మీకే కరవడం చేతనైతే చీఫ్ సెక్రటరీగా వుండి,ఇంకా మూడేళ్ళ సర్వీసు పెట్టుకొని వాలంటరీ రిటైర్‌మెంటు ఎందుకుతీసుకుంటారు? ఈ హైదరాబాదెందుకు చేరతారు"

నా ప్రశ్నకు ఏమనుకున్నారో ఏమో మౌనంగా డ్రైవ్ చెయ్యడం సాగించారు.

నా చిన్నతనంలోని సన్నివేశాలు అప్పుడు గుర్తుకు రాసాగాయి.

మూడో తరగతో, నాలుగో తరగతో చదువుకునేటప్పుడు, మా ఇంటి దగ్గర జువ్వి కాయలు ఏరుకుంటున్నాం, కొంత మంది పిల్లలం. కాలికి గండు చీమ కుట్టింది. ఆ బాధలో,కోపంలో, ఎగురుతూ ఏడుస్తూ దాన్ని వేళ్ళతో పీకాను. మొండెం చేతికొచ్చింది. తల కాలికి కరుచుకొనేవుంది.

మరొక మారు ఎర్రచీమలు కొర్ర బియ్యాన్ని బార్లు కట్టి తీసుకువెళ్తున్నాయి గోడమీద. చూస్తుంటే మా స్నేహితుడు చెప్పిన విషయం గుర్తుకొచ్చింది. గోడ సున్నపు పూత మీద వేలితో చీమల మధ్య అడ్డంగా రాశాను. అవి పక్కకు తిరిగి మరోబారు కట్టాయి.కోపం వచ్చింది. గోడమీదనే వాటిని వేళ్ళతో రాసి రాసి చంపాను.

శర్మగారు చెప్పిన జులుకులుఒకమారు బాగా కరిచాయి. ఏడో తరగతిలో మా మేనత్తా వాళ్ళ ఊరువెళ్ళాను. ఇద్దరం కలిసి ఒక చిన్న సాహసం చేశాం. మా మేనత్తా వాళ్ళ అరెకరా నిమ్మతోటలోకి వెళ్ళాం. నా ఎత్తుకి మించిన కొమ్మల్ని ఎగిరెగిరి అందుకొని పక్కాసికొచ్చిన కాయల్ని తెంచుకునే ప్రయత్నంలో జులుకులుమీదికి దండెత్తాయి, పాకిన చోటల్లా కరిచాయి. ఏడ్పులు, పెడబొబ్బలు. ఆవేశంతో కింద మంట బెట్టాను– చిదుగు పోగుచేసి బీడీలుతాగే సోమయ్య దగ్గర అగ్గిపెట్టె తీసుకుని. జులుకులు ఎన్ని చచ్చాయో తెలియదు. చెట్టు మాడి చచ్చింది. ఒకవైపు జులుకులు పీకిన బాధ, మరొక వైపు ఇంటికి చేరాక అత్త ఏడుపు, తిట్లు.



రిచర్డ్ బ్రిన్స్‌లీ షెరిడన్ బ్రిటీష్ పార్లమెంటు సభ్యుడు ఒక సందర్భంలో స్పీకర్ ఆయన అన్న మాటలకు తన తోటి సభ్యునికి క్షమార్పణ చెప్పకోవలసిందని ఆదేశించాడు. అప్పుడు ఆయన ఇలా క్షమార్పణ చెప్పాడు:

'స్పీకర్ గారూ, గౌరవనీయుడైన సభ్యుడు అబద్ధాలకోరు అన్నాను. ఆ మాట నిజం. అందుకు నేను విచారిస్తున్నాను. తన ఇష్టం వచ్చిన చోట విరామ చిహ్నాలు పెట్టుకోవచ్చు'నని ఆయన వివరించాడు ("... అన్నాను" అన్న మాట తరువాత కామా పెడితే ఒక అర్థం ఫుల్‌స్టాప్ పెడితే మరో అర్థం వస్తుంది)

– గోపిశెట్టి మానస




ОО

* వియన్నాలోని ఒక హోటల్లో నోటీసు బోర్డు మీద ఉటంకించిన జాగ్రత్తలు:

"ఈ హోటలులో ఫైర్‌యాక్సిడెంట్ సంభవిస్తే మీ శక్తినంతా వినియోగించి అలారం మోగించండి!"

ОО

చీమలకూ, బాల్యానికీ ఏదో సంబంధం వుంది.

"ఉన్నట్లుండి సమాధిలోకి వెళ్ళటం కొంత తగ్గించవయ్యా బాబూ. మౌనం అన్ని చోట్లా, అన్నివేళల్లో ఆరోగ్యకరంకాదు. మనం వెళుతున్న పార్టీ మూడ్‌లోకి వచ్చెయ్యి. అయిదు నిముషాల్లో పగోజి చౌదరి గారింటికి చేరబోతున్నాం. చౌదరి గారు కోనసీమ రాజులతో పోటీపడి మర్యాదలు ఏర్పాటు చేయగలనని మొన్న బెదిరించాడు. వాళ్ళ బ్బాయి రమణరావుఒక తెలంగాణా దొర అల్లుడు. రమణరావు థాయిలండ్‌నుంచి వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేసిన పార్టీ ఇది. నువ్వు మరచి పోగలవని రమణరావే నాకు ఫోన్‌చేసి నిన్ను వెంట బెట్టుకుని రమ్మని గట్టిగా చెప్పాడు.

చౌదరి నా క్లాస్‌మేటు. రమణరావు నీ క్లాస్ మేటు. పోక తప్పదు గదా? నువ్వేమో తిండి అంటే వెలపరం పుడుతోందని ప్రారంభించావు"

శర్మగారి మాటల్ని వింటున్నానన్నమాటేగానీ, బయట సాయంత్రపు ఎండానీడల మధ్య కన్పించే కొండలు, గుట్టలు బండల మీద లేచిన భవనాల్ని, వాటిని ఆవరించిన చెట్లూ చేమల్ని చూస్తూ, అప్రయత్నంగా బయటికి అనేశాను.

"తృతీయ ప్రపంచంలో మొదటి ప్రపంచం" అని. గురువుగారు వెంటనే పట్టుకున్నారు.

"ఏమిటన్నావు? తృతీయ ప్రపంచంలో మొదటి ప్రపంచం అనేనా అన్నావు? రియల్ ఎస్టేట్‌బిజినెస్ లో కోట్లు సంపాదించి చౌదరి మొదటి ప్రపంచం సృష్టించుకున్నాడు. దానికి తమ్ముని కొడుకు రమణరావు వారసుడు.

నువ్వూ నేనూ ఐ.ఎ.ఎస్. వాళ్ళం. మనది రెండో ప్రపంచం. అందువల్ల ఇప్పుడు ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్తున్నాం- అమెరికాకు ఆహ్వానితుల వీసా మీద వెళ్ళినట్లు.."

శర్మగారు పగలబడి నవ్వడంతో కారు స్పీడు తగ్గింది. ఇంతలో కొండరాళ్ళ మధ్యగా వెళుతున్న మిట్టరోడ్డు ఎక్కడంలో కారు మొరాయించింది. ఆయన గేరుమార్చారు. ముసలెద్దుల బండిలాగా కారునడుస్తోంది. ఉండబట్టలేక అన్నాను.

"ఎంతైతే మాత్రం ఇంత ఎత్తు ప్రదేశం మీద ఇళ్ళు కట్టుకోవాలా?"

"చూడు రమేష్. నీ వయసులో వుండాల్సిన రసదృష్టికూడా లేకపోతే ఎట్లా? ఎట్లాగూ అది మన వృత్తిలో లేదు. జీవితంలో లేకపోతే ఎట్లా? మనం చిన్నసైజు రాజభవనంలోకి ప్రవేశించబోతున్నాం. రాచమర్యాదలు అందుకోబోతున్నాం. కమ్ ఇన్ టు ద గుడ్‌మూడ్ భాయ్! నువ్వీ నగరానికి వచ్చి నెలేగా అయింది. ముందు వాతావరణాన్ని గమనించు.దాంట్లో మునిగిపోనూ వద్దు. దాన్ని వెంటనే అంచనా గట్టి నిర్ణయాలకు రానూవద్దు. వృత్తిలో పదును తేలటానికి కూడా ఇట్లాంటి అనుభవాలు అవసరం"

పాల వెలుతురుకాంతిలో గ్రానైటు రాళ్ళలో కట్టిన కోట గోడలాంటి కాంపౌండ్‌గోడ. పెద్ద గేటు. గేటు పక్క పాలరాతి మీద బంగారు రంగు అక్షరాలతో తెలుగులో పేరు 'పృథ్వి' మెరుస్తూ కన్పించింది.

శర్మగారన్నట్లు నిజంగానే అదిరాజభవనం. నా ముప్పయేళ్ళ జీవితంలో చూసిన మొదటి పార రాజభవనం. నా వాస్తు శిల్ప పరిజ్ఞానానికి దాన్ని వర్ణించగల శక్తి లేదు.

కారు దిగి అయోమయంగా చుట్టూ కలయజూస్తున్న నా భుజం తట్టి రమణరావు ఆప్యాయంగా చేతులు కలిపి పలకరించాడు. శర్మగారిని చౌదరి ఆత్మీయంగా వాటేసుకున్నాడు. నాతో కరచాలనం చేశాడు. శర్మగారి వైపు తిరిగి అన్నాడు:


"శర్మగారూ! మీకివాళ మంచి కంపెనీ. నవాబు దంపతుల గురించి ఒకటి రెండు పర్యాయాలు మీతో ప్రస్తావించానే. నేనింత ఎదగటానికి వాళ్ళే కారకులు. మంచివాళ్ళు. వాళ్ళిద్దరూ వచ్చారు. లాన్‌లో వున్నారు. రమణరావు తన యూనివర్సిటీ ఇంటిమేట్ కొలీగ్స్‌ను పిలిచాడు"

శర్మగారూ, చౌదరిగారూ, రమణరావు, నేనూలాన్ వైపువెళ్ళాం. పాలాల్లోని గడ్డికీ, లాన్‌లో పెంచిన గడ్డికీ ఎంత తేడా? చుట్టూ రకరకాల పూల మొక్కలు,అందమైన కుండీల్లో. లాన్‌మధ్య పాల రాతి సుందరి స్నానం చేస్తున్నట్లు అమర్చిన చిన్న ఫౌంటెన్. మజ్జిగ లాంటి వెలుతురు. ఫౌంటెన్‌కు ఒక పది అడుగుల దూరంలో మూడు టీపాయ్‌లు.ఒకొక్క టీపాయ్‌కి అటూ ఇటూ రెండు కుర్చీలు. మధ్యమధ్య చిన్న టీపాయ్‌లు. అటు ఎదురు,ఇటు ఎదురు ఒకొక్క కుర్చీ, పక్కల చిన్న టీపాయ్‌లు, గ్లాసులు బోర్లించి సిద్ధంగా వున్నాయి.

పరస్పర పరిచయాలయ్యాయి.

సాదత్ అలీనవాబ్‌గారికి డెబ్బై ఏళ్ళు పైన్నే వుండవచ్చు. తెల్లగా,సన్నగా, పొడుగ్గా తెల్లటి కుర్తా, పైజామాల్లో, ఇప్పటికీ యవ్వనంలోని అందం కన్పిస్తోంది. ఆయన బేగం - నాజీరా - మధ్యరకం ఎత్తు. కొంచెం స్థూలంగా కన్పించినానీలి సిల్కు చీరలో గొప్ప వృద్ధ సౌందర్యం! మెడలో రవ్వల నెక్లెసులాంటి దేదో మెరుస్తోంది. చెవి ఆభరణాలు పెద్దగా మెరుస్తున్నాయి. పెదాలకు లిప్‌స్టిక్ పూసుకుంది. నాకు నచ్చలేదు. ఆమె స్థానంలో మా అమ్మ... ఊహించడానికి భయం వేసింది. రమణరావు యూనివర్సిటీ మిత్రులు ప్రొ. కల్యాణరావు, డా.కొండల్‌రెడ్డి గలగలా వాళ్ళ యూనివర్సిటీ రాజకీయాలేవో మాట్లాడుకుంటున్నారు.

పనివాడు ట్రేలో సిల్కు తొడుగు తొడిగిన





శ్రీ పి.వి. నరసింహారావుగారు దిగిపోగా ఆయన స్థానంలో నూతన ముఖ్యమంత్రి ఎవరు? అన్నసుదీర్ఘ చర్చ జరుగుతోంది. శ్రీ నందూరి రామమోహనరావుగారి అధ్యక్షతన చర్చలో పాల్గొన్న ( సిపీ) పెద్ద మనుషుల్లో శ్రీయుతులు ముళ్ళపూడి, యమ్వీయల్, పులిదిండి రాజుగారు, సీతారాముడుగారు వున్నారు.

ఓ సూచన పారేస్తూ "ఈసారి ముఖ్యమంత్రిగా మన పార్టనర్ శ్రీ రాజుగార్ని ఎన్నుకుంటే బావుణ్ణు" అన్నారు సీతారాముడుగారు.

శ్రీ ముళ్ళపూడి అడ్డుతగులుతూ "రాజుగారు 'రాజే'గాని, మంత్రి ఎలా అవుతారు?" అని చమత్కరించారు.

– బద్దిగం పాండురంగారెడ్డి, కరీంనగర్




OO

* హాంకాంగ్ డ్రెస్ షాప్ బయట ఇలా రాసివుంది:

"స్త్రీలకు మేడ మీద 'ఫిట్స్' (అవుట్‌ఫిట్స్) వున్నాయి."

OO

## పునరావృతం

నా మానస సంద్రంలో
నీ జ్ఞాపకాల అలలు
ఎగిసి ఎగిసి
లాహిరి కెరటాలై
నీ విశ్శబ్దపు మౌన సంగీతానికి
విరహ గీతాలు పాడి
అలసి అలసి
విరిగి పోతున్నాయ్.
........
మళ్ళీ ఉవ్వెత్తున ఎగిసి పడడానికి



— ఎన్. సంజీవ్, ఐ.డి.ఎస్సీ

రెండు ఫుల్‌బాటిల్స్ సోడాలుముందు తెచ్చాడు.

చౌదరిగారు దర్పం కన్పడనీకుండా ప్రకటించారు.

"రాయల్ సాల్యూట్"

శర్మగారన్నారు:

"చౌదరీ! మన మిత్రులు అది తీసుకుంటారు. నా మామూలు బ్రాండు లేదా?"

ఈ నెల రోజుల్లో గురువుగారి అలవాట్లు, నియమాలు నాకు అర్థమైపోయాయి.

ఆయనకు రమ్ము కావాలి. చౌదరిగారు హాస్యం పట్టించారు.

"పండగ నాడు కూడా పాత మొగుడేనా?" అని.

"పాత అలవాట్లు అంత సులభంగా చావవు" అన్నారు శర్మగారు నవ్వుతూ.

రమణరావు శర్మగారిని అడిగాడు:

"క్యూబన్ వైట్ రమ్ముంది. తెప్పించమంటారా?"

శర్మగారు అంగీకార సూచకంగా తల ఊపారు.

రమణరావు నా వైపు తిరిగి అడిగాడు "నీ.. మీ ఇష్టం" అని.

"నాకివాళ బాగా లేదు. నువ్వు బాధపడతావని వచ్చినా. కంపెనీలో తాగుడు జోలికి పోని వాడెవడు ఒకడైనా వుంటాడు?

ఈవాళ నేననుకో" మర్యాద పూర్వకంగా అన్నాను.

శర్మగారే అజ్ఞాపిస్తున్నట్లు అన్నారు.

"ఆ వైట్‌రమ్ రెండు పెగ్గులు తీసుకుంటాడు"


గురువుగారి ఆజ్ఞకు బదులు పలకలేక పోయాను. అది ఆపేక్షతో కూడిన అజ్ఞ. నన్ను తెలిసే చేసిన అజ్ఞ.

"నాజీరాగారికి షాంపేన్ వస్తోంది" రమణరావు ప్రకటించాడు. ఆమె మందహాసం చేశారు. బ్యాంకాక్ నుంచి వైట్‌వైన్ తెచ్చాను. వైట్‌వైన్ వచ్చింది. అందుకు ప్రత్యేకించిన గ్లాసూ వచ్చింది.

మర్యాద హద్దుల మధ్య మద్యపానం సాగుతోంది.

ఒకొక్క చిన్న టీపాయి మీద మూడు ప్లేట్లు అవతరించాయి.

'వాటిలో ఒకదాంట్లో ప్రాన్‌పకోడా. మరొక దాంట్లో ఫిష్ ఛాప్స్' మరొక దాంట్లో పిట్ట ఫ్రై వున్నాయని చౌదరిగారుగుర్తులు చెప్పారు. పిట్టల్ని ప్రత్యేకంగా కొల్లేరునుంచి తెప్పించానని అన్నారు. ప్రకటనల వెంట ప్రకటనలు చేసే తీరు వెనక ఆయన మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడానికి తంటాలు పడుతున్నాను.



ప్రొఫెసరు కళ్యాణ్‌రావు పిట్టనుఆబగా నమిలి పీకుతూ అన్నారు:

"నేను ఆర్నిథాలజీలో ప్రొఫెసర్ని... చౌదరిగారి పార్టీలకే కొల్లేరు పిట్టల జాతి నశించేట్లుంది"

అది హాస్యోక్తి అని ఆయన అనుకోవచ్చు. ఒక రిద్దరు అనుకోవచ్చు. నాకు నవ్వు రాలేదు. కళ్యాణరావు పొగడ్తలు ఆధారంగానే ప్రొఫెసరు అయి వుంటాడనిపించింది. పైరవికారు లక్షణా లున్నాయి.

డా.కొండల్‌రెడ్డి రమణరావు వైపు తిరిగి అడిగాడు.

"రమణ్! థాయిలండ్‌లో ఏమేం తిన్నావ్? అక్కడి భోజనం పడిందా?"

రమణరావు ఉత్సాహంగా చెప్పక పోయాడు.

"థాయ్ ప్రజలు మన ఆంధ్రుల్లాగే మంచి భోజన ప్రియులనిపించింది. వాళ్ళ మిరపకాయలుచూడ్డానికి ఒక సెంటిమిటరు లోపే వున్నా ఎర్రగా బ్రహ్మాండం!వాళ్ళకు రొయ్యలు, సముద్రపు పీతలు, ఆలిచిప్పలు అంటే చచ్చేంత ఇష్టం. పంది, కోడి, బాతు అన్నీ తింటారు. ఎన్ని రకాల వంటకాలో చెప్పలేం. రామా ఇంటర్‌నేషనల్‌లో ఒకరోజుడిన్నర్ఇచ్చారు. అబ్బ! మన స్టార్ హోటళ్ళు ఎందుకూ పనికి రావనుకో – అక్కడి వెరైటీ ముందు, మర్యాదల ముందు. నాలుగైదు మంచి రెస్టారెంట్లకు కూడా మా వర్క్ షాప్‌వాళ్ళు తీసుకెళ్ళారు"

"ఎక్కడ చూసినా అమ్మాయిలే నేనూ చూశాగా థైలాండ్లో" అన్నారు కల్యాణరావు. 'థై' అనే మాట మీద నొక్కుతూ.

"థాయ్ వర్క్ ఫోర్స్‌లో స్త్రీ శాతం గణనీయమైంది. వాళ్ళ నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలావుంది" శర్మగారి మాటల్తో కళ్యాణరావు మురికి మాటలకు అడ్డు కట్ట పడింది. కళ్యాణరావు మాట మార్చాడు:

"థౌజండ్ ఇయర్ ఎగ్స్' తిన్నావా?"

"అబ్బ! చెప్పకండి సార్, ఆ వాసన తలచుకుంటే డోకొస్తుంది. పాపా న్యూగినీ నుంచి వచ్చిన డేవిస్ లొట్టలు వేసుకుంటూ తింటూ నన్ను తినమన్నాడు. మనకోడిగుడ్డు ఆకారంలోనే వున్నా నల్లగా వుండే వాటినిచూసి ఏ గండభేరుండం పక్షి గుడ్లో అనుకున్నాను. ఒక్కటి కొరికి సగం నోట్లో పెట్టుకున్నా. ఒకటే కంపు, చద్దికంపు కాదు. అంతకంటే ఘోరం! చచ్చాననుకో"

ఏ వాసన ఫలితమోకానీ ఆమాటలకు నాకూ వాంతి కొచ్చినట్లయింది.

డా. కొండల్‌రెడ్డి అందుకున్నాడు:

"ఎవరి అలవాట్లు వారివి రమణ్! చైనీస్ పాముల్ని, కప్పల్ని తింటారు – మనవాళ్ళల్లో కొందరు ఉడతల్ని, ఎలుకల్ని తిన్నట్లే. అది వాసుల అలవాట్లు ఇంకా విచిత్రం. భోజనం అలవాట్లు కూడా సామాజికమైనవి, భౌగోళికమైనవి అని మా సోషియాలజిస్టులం. అందుకే అంటాం. ఆ మధ్య సండే అబ్జర్వర్ పత్రికలో ఒక రిపోర్టు చదివాను. ఒరిస్సా కలహండి జిల్లాలోని ఏదో గ్రామంలో ఆదివాసులు పెద్ద ఎర్ర చీమల్ని, వాటి గుడ్లనూ, ఇంత ఉప్పనూ, వసువునూ పెద్ద కర్రపుల్లతో కలగలుపుకొని తింటారట! వాళ్ళకది చాలా ఇష్టమైన రుచి కావచ్చు.."

శర్మగారు చాలా మర్యాద అయినస్వరంతో అన్నారు.

"ఆదివాసులకు అది చాలా ఇష్టమైన రుచికాదు. జె.బి. పట్నాయక్ అట్లా అని వుండవచ్చు.ఆకలి అవసరం అది"

ఎవళ్ళకూ ఆ చర్చ కొనసాగించటం ఇష్టంలేదని తేలిపోయింది. నాకెందుకో కడుపులో తిప్పినట్లయుంది. త్వరగా బయటపడితే బాగుంటుందనిపించింది. మొండిగా కూర్చున్నాను.

ఈలోగా చౌదరి కార్డ్‌లెస్ టెలిఫోన్లో ఎవరితోనో మాట్లాడి ఇప్పుడేవస్తానని రాజభవనం వైపు వెళ్ళాడు. అది చూసి కొండల్‌రెడ్డి రమణరావును అడిగాడు.

"అక్కడ ఏఏ రకాల డ్రింక్స్ రుచి చూశావు?"

"సింఘాబీర్ నచ్చింది. జాఫ్ అనే ఆస్ట్రేలియన్ మిత్రుడు ప్రతిరోజూ డజన్ల కొద్దీ బీర్ తెచ్చేవాడు. పగలు పని, రాత్రి బీర్ అంటూ 'హో' అనే వియత్నాం అమ్మాయి, లీమూన్ సూక్ అనేదక్షిణ కొరియా అమ్మాయి రెకమెండ్ చేసిన వైట్‌వైన్' నచ్చింది. అందుకే నాజీరా బేగంజీకి గుర్తు పెట్టుకుని తెచ్చాను...

వెన్ జెరీన్ అనే చైనా పార్టిసిపెంట్ దగ్గర్నుంచి ఒక ఫుల్‌బ్లాక్ లేబిల్ఇచ్చి చైనా డ్రింక్ తీసుకున్నా – బియ్యం నుంచి తయారు చేసిందని గొప్పగా చెప్పాడు. ఉదయానికి దాని మహత్తు – తలనొప్పి ,ఒళ్ళునెప్పలు..."

డా. కొండల్‌రెడ్డి పడిపడి నవ్వాడు" అది కమ్యూనిస్టుల డ్రింకు మహత్యం" అంటూ.

గ్లాసులోని రెండో పెగ్ వైట్ రమ్‌ను చూసి జంకు ఏర్పడింది.

శర్మగారు సాదత్ నవాబుగారిని హిందీలో పలకరించారు.

"మీరు ఒక్క మాట మాట్లాడడం లేదు" అని.

నవాబుగారు శ్రావ్యంగా ఉర్దూ గజల్ ఆలపించారు:

"తుమ్ నహీ గమ్ నహీ షరాబ్ నహీ
ఐసీ తన్హాయి కా జవాబ్ నహీ
గాహే గాహే ఇసే పఢ్యా కేజీయే
దిల్‌సె బడ్‌కర్ కోయీ కితాబ్‌నహీ"

కల్యాణరావు, కొండల్‌రావు 'వాహ్వా వాహ్వా' అన్నారు మెచ్చుకోలుగా.

ఉర్దూ నాకు కొద్దిగా అర్థమైనా, ఆ సంస్కృతికి నేను కొత్త. వాహ్వా వాహ్వా అనటం నా జీవితానుభవం కాదు.

"ఇంగ్లీషు అనువాదాల్లో ఉర్దూ, పర్షియన్, అరబిక్

## నేను కోరిందే జరుగుతున్నదా?



1953లో ప్రధాని నెహ్రూ అలహాబాద్ పర్యటనకొచ్చారు. ఆనందభవన్‌లో బసచేస్తున్న నెహ్రూను చూడటానికి చాలామంది వచ్చి తమ ఇబ్బందులను చెప్తుకుంటున్నారు. ఈ గుంపులో నుంచి ఒక వృద్ధుడు లేచి, "మహాప్రభూ! నేను రిటైరై నాలుగేళ్లయ్యింది. ఇంతవరకు నా పెన్షన్ మంజూరు కాలేద"ని విన్నవించుకున్నాడు. అతని వాలకంలో ఎంతో ఆవేదన వుంది. దాన్ని నెహ్రూ గ్రహించారు. పక్కన వున్న కలెక్టరుని పిలిచి విషయం తెలుసుకుంటున్నారు.


పెన్షన్‌కు అవరోధకంగా నిలిచిన విషయాలను ఒక్కొక్కటే ఏకరువు పెట్టడం మొదలుపెట్టాడు కలెక్టరు. నెహ్రూకెంతో కోపం వచ్చింది. 'దేనికైనా ఓ పరిమితి వుంటుంది. పెన్షన్ సెటిల్ చేయటానికి మీకు నాలుగేళ్ళు పట్టిందా?' అని చంద్రనిప్పులు కురిపించారు.

ఇలాంటి కోపతాపాలతో పనులు కావని నెహ్రూకు తెలుసు. వెంటనే అందుకున్నారు ఎంతో హృదయభారంతో, "నేనేమో ప్రజల యోగక్షేమాలకోసం అహోరాత్రులు కృషి సల్పుతున్నాను ... నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేద"ని విచారం ప్రకటించారు.

– జి. వెంకటరామారావు

# ప్రముఖుల ఛలోక్తులు

హరికథా పితామహులయిన ఆదిభట్ల నారాయణదాసుగారు ఎంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించేవారు. విజయనగరం మహారాజాగారితో ఎంతో సన్నిహితంగా వుండేవారు నారాయణదాసుగారు. ప్రతి ఏటా కాశీకి వెళ్ళటం ఆనవాయితీగా వుండేది రాజాగారికి. ఓసారి తనతో పాటు నారాయణదాసుగారిని కూడా ప్రయాణం కట్టించారు రాజావారు. నారాయణదాసుగారు కలకత్తా స్టేషన్‌లో ప్లాట్‌ఫారం మీద దిగి అటూ యిటూ పచార్లు చేస్తుండగా టిక్కెట్లు తనిఖీ చేసే అధికారి వచ్చి టికెట్ చూపించమని అడిగాడు. వెంటనే నారాయణదాసుగారు కంపా




ర్ట్‌మెంట్‌లోకి వెళ్ళి రాజాగారి కోసం అంతా కలియజూశారు. రాజావారు ఎక్కడా కనబడలేదు. వెంటనే ఏం చేయాలో పాలుపోక రైలు దిగి హరికథా గానం మొదలుపెట్టారు. అంతే.. నిమిషాల్లో ప్లాట్‌ఫారం స్టేజీగా మారి పోయింది. ప్రయాణీకులంతా సభికులై నారాయణదాసుగారి గాత్ర మాధుర్యానికి మంత్రముగ్ధులై కూర్చుండిపోయారట. రైలు కూడా ఆగి పోయిందట. రైలు కదలికను పట్టించుకునే నాధుడే లేడట. అంతా అయ్యాక చివరిగా మహారాజాగారు వచ్చి "అయ్యా... నారాయణదాసూ... నీ శక్తి సామర్థ్యాలను పరిశీలించడానికే నిన్ను ఆట పట్టించాను. అందుకే నీకు కాసేపు కనబడకుండా ఎటో వెళ్ళిపోయాను. ఇంతలోనే స్టేషన్‌ని స్టేజిగా మార్చేసి భలేహడావుడి చేశావు కదటయ్యా" అన్నారు.

సేకరణ: భమిడిపాటి వెంకటేశ్వరరావు

కవిత్వాన్ని కొంత బాగానే చదివాను. భౌతికాపేక్ష, ఒకమార్మిక సంవేదన కవిత్వంలో ఎందుకున్నట్లు? భారతీయ కవిత్వంలో అట్లాంటి సజీవమైన ఘర్షణ లేదేమో?" అన్నారు శర్మగారు ఇంగ్లీషులో. భావాన్ని తెలుగులో చెప్పారు.

"నువ్వు లేవు,బాధ లేదు, మధువులేదు
ఇలాంటి ఏకాంతానికి జవాబే లేదు
మాట మాటికీ ఇది చదువు
మనసును మించిన పుస్తకం లేదు"

ఆ భావాన్ని మనసులో వితర్కించుకుంటున్నాను. "ఏం మాట్లాడవు" అన్నారు శర్మగారు.

"ప్రాచ్యదేశాల మనస్తత్వం. ఒకరిది భౌతికాపేక్షలో తాత్విక దృష్టి. మరొకరిది తాత్త్వికాపేక్షలో భౌతిక దృష్టి" అన్నాను ఇంగ్లీషులో.

నవాబుగారు నా వ్యాఖ్యానాన్ని మెచ్చుకుంటూ, మళ్ళీ నింపిన గ్లాసు అందుకున్నారు.

నాజీరా బేగం వారించింది. నవాబు మరో గజల్ అందుకున్నారు.

" నషా పిలాకే గిరానాతో సబక్‌కొ,ఆతాహై
మజాతో తబ్ హైకె గిరోతో థామ్‌లె సాఖీ"

ఆయనే దాని అర్థం ఇంగ్లీషులో వివరించిన ప్రకారం:

"తాగించి పడెయ్యటం అందరికీ సాధ్యం.
సఖీ! పడిన వాళ్ళను లేపటంలోనే మజా"

ఒక ముక్క తినబుద్ధికాలేదు. ఉదయం నుంచీ ఖాళీ కడుపు. ఇప్పుడు కడుపులో రమ్ము. టైం చూసుకున్నాను. 10 గంటలయింది. చౌదరిగారు వచ్చి రక్షించారు.

"టేబుల్‌దగ్గర సర్వ్ చేసుకోవచ్చు. మా వాళ్ళు డిన్నర్‌సిద్ధం చేశారు" అన్నారు.

అందరం లేచాం.

విశాలమైన పోర్టికోలో నుండి ఏ లక్ష రూపాయిలో చేసే విశాలమైన తలుపులు దాటి భవనం లోపలికి ప్రవేశించాము. విశాలమైన హాలుఒక భాగం ఆకారంలో. నిలువు భాగానికి మధ్య అనుకునే ఆరడుగుల ఎత్తున మరో హాలు. అడుగడుగునా సంపద, సంపన్నమైన అభిరుచీ కన్పిస్తున్నాయి.

టేబుళ్ళ వరుస మీద పరచిన తెల్ల తెల్లటి గుడ్డ మీద రకరకాల పదార్థాలేవో వున్నాయి. పదార్థాల వాసన నాకు ఇబ్బందిగా వుంది. గోడకున్న ఒక అమూర్త రంగుల చిత్రాన్ని చూస్తున్నాను. రమణరావు ప్లేటు అందిస్తూఅన్నాడు.

"పెదనాన్న మీ కోసం విశాఖనుంచి పీతలు తెప్పించారు.

పది రకాల వంటలున్నాయి, హైదరాబాద్‌రకాలు కాక"

ఇబ్బందిగా ప్లేటందుకున్నాను. చౌదరిగారు దగ్గరుండి వరసగా పదార్థాల్ని పరిచయం చేస్తున్నాడు.

శర్మగారన్నారు:

"చౌదరీ! ఇవన్నీ మనకేనా? మిగతా అతిథులెవరైనా వస్తున్నారా?"

చౌదరి అదరిపోయేట్లు నవ్వి "మనకే"అన్నాడు.

ఏది ఒక్క ముక్క ప్రయత్నించినా దిగలేదు. ఆ తిండి చూస్తేనే అరుచి ముంచుకొస్తోంది–

మరీ ప్రొ.కల్యాణరావుతిండి తినే వాలకం చూసి.

శర్మగారు నా అవస్థను గుర్తించారు. ఎవరూ నన్ను బలవంతం చెయ్యకుండా చూశారు.

సాదత్ ఆలీ, నాజీరా మా దగ్గరకు వచ్చారు. తమ ఇంటికి 'దావత్'కు రమ్మంటూ, ప్రేమతో పిలిచారు. వచ్చే ఆదివారం వస్తామని శర్మగారు అప్పటికి గండం తప్పించారు. దారిలో నేనేమీ మాట్లాడలేకపోయాను. పంజాగుట్టలో మా క్వార్టర్ దగ్గర దింపి వెళ్ళిపోయారు.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు. గతానుభవాల స్మరణతో కూడిన మగత నిద్ర.

ఉదయం లేచి కిటికీలోంచి చూస్తూకూర్చున్నాను. జామచెట్టు క్రింద మా పనిమనిషి పాత్రలు కడుగుతోంది. పనిమనిషి మనమరాలు ఆరేదేళ్ళ పిల్ల గిన్నెను నోటికానించుకొని ఏదో తాగింది. బహుశా రాత్రి మిగిలిన కొర్ర అన్నం, మజ్జిగ అయి వుంటాయి.తటాలున గిన్నె పక్కన పెట్టి పెద్దగా ఏడ్చినట్లు లేచి చిందులు తొక్కుతూ అంది ఆపిల్ల:

"అవ్వా! ఎర్ర చీమలు కుట్టాయే, మూతికి. నాలెకను కరుస్తున్నాయే"

"ఒసే పోరీ! తిను తిను. కండ్లకు సానా మంచిది" అంది మా పనిమనిషి.

చిన్నప్పుడు మా అమ్మ అట్లానే చాలామార్లు అన్నది జ్ఞాపకం వచ్చింది. కడుపులో దేవినట్లయింది. దిక్కుతోచక గబగబా దొడ్డి తలుపు దాటుకొని వచ్చి పెరట్లో గొంతుకూచొన్నా. భళ్ళున వాంతి అయింది. మళ్ళీ ఒకటి రెండు వాంతులు. కళ్ళు మూసుకొనికూచున్నా.

రెండుచేతులతో నా చెవులను మూసిన స్పర్శ. నా తల్లిలాంటి తల్లి స్పర్శ–రెండో ప్రపంచం మీద నాలుగో ప్రపంచపు స్పర్శలాగా. అందులో సహజాతమైన ప్రేమ వుందో? జాలి వుందో? అసహనం వుందో? హెచ్చరిక వుందో? ద్వేషం వుందో?కోపం వుందో?

చెవులు గట్టిగా అదుముతూ మూసిన ఆ బలహీనమైన రెండు అరచేతుల స్పర్శకూ, నాకూ వున్న సంబంధం ఇప్పుడే అర్థమవుతోంది. ◆